ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు.
2. నేర నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధిం చినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు.
3. మహబూబ్ నగర్ బండమీదిపల్లిలో నిర్మించనున్న నూతన కోర్టు భవన పనులకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ NV శ్రావణ్ కుమార్ భూమి పూజ చేశారు.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

బండి సంజయ్

రాష్ట్ర ప్రభుత్వం  మాదకద్రవ్యాల కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన   'డ్రగ్స్ కేసు ' విచారణ నివేదికపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని  ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

DESK

సజ్జనార్

నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్ , డ్రోన్ల వినియోగంలో రాష్ట్ర పోలీసులు ముందున్నట్లు తెలిపారు. ఈ రోజు ఆయన 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేశారు.

డెస్క్

కోర్టు భవనం

మహబూబ్ నగర్ బండమీదిపల్లిలో 10 ఎకరాలలో 83 కోట్ల   రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవనా   ల పనులకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్  NV శ్రావణ్ కుమార్ భూమి పూజ చేశారు.   ఈ

కార్యక్రమంలో జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి , జస్టిస్ టీ మాధవి దేవి , జస్టిస్ నర్సింగరావులు పాల్గొన్నారు.

PTC, Mahabubnagar

**PM – MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 12 9వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి , దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

**NSD**

పొంగులేటి

నూకల రామచంద్రారెడ్డి రాజకీయ ఒరవడిని, నడవడికను ప్రతి ఒక్క రాజకీయ నేత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ లో నూకల

రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణకు ఈరోజు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన..

(బైట్ – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి)

మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి.

తుమ్మల

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

(బైట్- తుమ్మల నాగేశ్వరరావు)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సంధ్య థియేటర్

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో గత ఏడాది, సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇందులో మొత్తం 23 మందిపై అభియోగాలు నమోదు చేశారు.

పీటీసీ, హైదరాబాద్

టెట్

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) హాల్‌టికెట్లను విద్యాశాఖ ఈ రోజు విడుదల చేసింది. టెట్ వెబ్‌సైట్ నుంచి వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జనవరి 3 నుంచి జనవరి 20వ తేదీల మధ్య ఈ పరీక్షలు ఉంటాయి.

పీటీసీ, హైదరాబాద్

జూపల్లి కృష్ణా రావు

ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈరోజు ఉట్నూరు మండలం కుమ్మరికుంటలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

పిటిసి నిర్మల్ జిల్లా

నట్టల నివారణ

పాడి పంట లతో పాటు పశు సంపద కూడా ముఖ్యమని , గొర్రెలు, మేకల పెంపకం దారులు జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు తాగించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

పిటిసి, జనగామ జిల్లా,

YEAR ENDER-TAX REFORMS

ఈ ఏడాది దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక అధ్యాయంగా నిలిచింది. ఈ ఏడాది కాలంలో విధానాలు ప్రగతిగా, సంకల్పం ప్రభావంగా మారాయి. 'సంస్కరణల సంవత్సరం' అనే సీరీస్, ఈ రోజు పన్నుల రంగంలో దేశం సాధించిన ప్రగతిపై ఈ రోజు ఒక నివేదిక.

(వాయిస్ ఓవర్)

ప్రభుత్వం-పౌరుల మధ్య మార్పు చెందుతున్న సంబంధానికి దేశ పన్నుల చరిత్ర అద్దం పడుతుంది. 1930లో మహాత్మా గాంధీ సవాలు చేసిన ఉప్పు పన్ను నుండి , 1970వ దశకంలో 97.5 శాతానికి చేరిన ఆదాయపు పన్ను రేట్ల వరకు , పన్ను విధానం అపనమ్మకాన్ని, భయాన్నీ, పన్ను ఎగవేతను ప్రోత్సహించింది. గత ఎనిమిడేళ్ళుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన , ముఖ్యంగా ఈ ఏడాది నిర్ణయాత్మకంగా ముందుకు తీసుకువెళ్లిన పన్ను సంస్కరణలు, ఆ వారసత్వం నూంచి స్పష్టమైన మార్పును చూపుతున్నాయి. దీనికి కారణం తర్వాతి తరం GST సంస్కరణలే. 2017లో ప్రవేశ పెట్టిన GST దేశాన్ని ఒకే మార్కెట్‌గా ఏకీకృతం చేసినా , పలు శ్లాబులు , వర్గీకరణ వివాదాలు , ఇతర సంక్లిష్టతలు కొనసాగాయి. ఈఏడాది, ఈ వ్యవస్థను 5, 18 శాతం అనే రెండు ప్రధాన శ్లాబులుగా హేతుబద్ధీకరించారు. ఇంకా స్పష్టమైన వర్గీకరణలు, సులభమైన రిజిస్ట్రేషన్ సరళీకృత విధానాలను అమలు చేశారు.

(బైట్- నరేంద్ర మోదీ)

దీని ప్రభావం వినియోగం, రాబడి ధోరణుల్లో స్పష్టంగా కనిపించింది. దీపావళి సందర్భగా దేశం ఆరు ట్రిలియన్ రూపాయలకు పైగా అమ్మకాలను , డిమాండ్‌ను, అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో ఆటోమొబైల్ అమ్మకాలను నమోదు చేసింది. GST కోతలు, ఆదాయపు పన్ను ఉపశమనం కారణంగా కుటుంబాలు ఏటా రెండున్నర లక్షల కోట్ల రూపాయలు పైగా ఆదా చేస్తాయని అంచనా. ఇప్పుడు బీమా ప్రీమియంలపై జీరో GST వర్తిస్తుంది. నిత్యావసరాలు , వినియోగ వస్తువులు ఇంకా చవగ్గా మారాయి. ఆదాయపు పన్ను సంస్కరణలు మధ్యతరగతి ప్రజలకు పెద్ద ఉపశమనాన్ని అందించాయి. పన్ను మినహాయింపు పరిమితి 2014లో ఉన్న రెండు లక్షల రూపాయల నుంచి ఈ ఏడాది పన్నెండు లక్షల రూపాయలకు పెరిగింది. పన్ను సంస్కరణలు కేవలం ఆర్థిక పునర్నిర్మాణాన్ని మాత్రమే కాకుండా , విశ్వాసం, సరళత, పారదర్శకత, అంగీకారానికి ఒక తాత్విక మార్పును సూచిస్తున్నాయి.

-----MSL

డ్రంక్ అండ్ డ్రైవ్-మెదక్

మెదక్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్టు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.

మెదక్ జిల్లా, పి టి సి

మాంజా

పక్షులతోపాటు ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మంజా  ను పతంగులు ఎగరేసేందుకు వాడినా , వాటిని   విక్రయించినా చర్యలు తీసుకుంటామని జనగామ జిల్లా వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ తెలిపారు. చైనా మంజా వల్ల  పక్షుల  రెక్కలు తెగిపోవడం ,  మనుషులకు గాయాల వుతున్నాయని అన్నారు.

పిటిసి జనగామ జిల్లా

యాదాద్రి –ఏకాదశి

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నం దున  ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు , యాదాద్రి భువనగిరి డీసీపీ అక్షాంశ్ యాదవ్‌లు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

పీటీసీ యాదాద్రి భువనగిరి

లింగ నిర్ధారణ నేరం

స్కానింగ్ నిర్వాహకులు లింగ నిర్ధారణ   చేయడం నేరమని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు, PCP

యాంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా  సలహా మండలి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.

పీటీసీ మంచిర్యాల జిల్లా

జర్నలిస్టుల నిరసన

జర్నలిస్టుల అక్రిడిటేషన్ లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన  GO 252ను సవరించాలని ..  అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని కోరుతూ  నల్గొండ  జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి  పలువురు జర్నలిస్టులు  వినతి పత్రం సమర్పించారు.

పీటీసీ నల్లగొండ జిల్లా

మైనార్టీ శాఖ

ముఖ్యమంత్రి విదేశీ విద్య సహాయ పథకం కోసం అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ తెలిపారు. అర్హత కలిగిన వారు  వచ్చే నెల  19 వ  తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు తెలంగాణ ఈపాస్  వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

పిటిసి జనగామ జిల్లా

కవిత

బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చూపిన శ్రద్ధ .. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై చూపలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం పంప్ హౌజ్ ను ఆమె పరిశీలించారు.

PTC నాగర్‌కర్నూల్ జిల్లా

CPM

అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో గ్రామాలభివృద్ధికి ప్రత్యేకనిధుల కేటాయింపుపై ప్రధానంగా చర్చించాలని సీపీఎం రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ ఈరోజు సిరిసిల్లలో ప్రభుత్వాన్ని కోరారు. పెద్ద పంచాయతీలకు రూ.10లక్షలు , చిన్న పంచాయతీలకు రూ.5లక్షలు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

హరీష్ రావు

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగుల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి , బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో ప్రశ్నించారు.

PTC, HYD